## సావేరిరాగము - 15 - వ మేళకర్త జన్యము - ఆదితాళము

ప. దురుసుగా కృపజూచి సంతత
మరోగ దృఢశరీరముగ సల్పునను ॥దు

అ. పరమపావని కృపావని వినుత
పదసరోజ ప్రణతార్తిహరురాణి
పరాకు ధర్మసంవర్ధని బహు
పరాకమలగుణా త్రిపురసుందరి ॥దు

చ. నీ సన్నిధిని జేరి కొలిచిన
నిన్నెపుడు దలచెడు సుజన
దాసజన భాగ్య మెటు తెలుపుదునే
ఓ సకలలోకక జననీ నిను
ఓంకారినియతి యెటులనో
నీసాటెవ రీ జగంబులను నే
నిరతము నిను గొలిచితి ॥దు

చ॥ ఏమో కలతచెంది మనమున
నే నెచట గతిగానకను
నే మహిమలెల్ల చెవులెనయ విని
ఈ మనసులోని వెత దీర్చుట
కీ వేళ బహు నిపుణవని
కామక్షీ నీవు వేరె తను
కాదని తలచి కొలిచితిని ॥దు

చ॥ ధారాధర వినీల కచలసితా
సరస కవితా నిచితా
సార ఘనసార సితదరహసిత
వారిరుహవారి వదనోచిత
వాగీశవినుత భృతనత
నారాయణి శ్యామకృష్ణనుత నా
మనవిని విను గిరుసుత ॥దు

స్వరసాహిత్యము - సరోజనయన నతజన పాలిని వేదములు మొఱలిడగా
నితరు లెవరు మనవి విని కృపసలుపు పరాకు సలుపరాదిక నీవిపుడు ॥దు

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/